# క్రై కౌంటర్


webisite:www.crimecounter.in
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 163 గుంటూరు, ఆదివారం 22- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-









ఐదేళ్లలో వారందరినీ దేశం నుంచి

## తరిమేస్తాం.

**ఫిబ్రవరి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా దేశం నుంచే తొలగిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సలిజం నుంచి దేశం త్వరలోనే విముక్తి పొందుతుందని, అలాగే చొరబాటుదారుల ఏరివేత కూడా జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో చొరబాటుదారులందరినీ దేశం నుంచి తరిమేస్తామని అన్నారు. శనివారం అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో షా ప్రసంగించారు చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదని, వారు మరో చోట స్థిరపడే అవకాశం ఉందని అమిత్ షా అన్నారు. వారిని మొత్తంగా దేశం నుంచి బయటకు తరిమేస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఆ పని చేయబోదని స్పష్టం చేశారు. చొరబాటుదారులే కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంక్ అని, వారిని రక్షించాలనేదే హస్తం పార్టీ విధానమని విమర్శించారు  చొరబాటుదారుల విషయంలో కాంగ్రెస్ విధానాలే అస్సాంకు ముప్పుగా మారాయని అమిత్ షా విమర్శించారు చొరబాటుదారులపై చర్యలు తీసుకునే విషయంలో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉంటే, ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు. రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుతుందని అన్నారు.

## వెంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే

# ఊరుకోను...

**పల్నాడు జిల్లా,ఫిబ్రవరి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ శాసనమండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. చెప్పులు వేసుకుని వేంకటేశ్వరస్వామి ఫొటోలను విసిరేశారని మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తప్పును పక్క వాళ్లపై నెట్టే నీచులు కూడా ఉన్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు.

**జైలుకు వెళ్తానని ఊహించలేదు..**

తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవాలేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని



చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకురారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. అదే వారికి చివరి రోజు.. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండె పోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## రెయిన్ అలర్ట్..

**అమరావతి, ఫిబ్రవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో కొద్ది రోజులుగా వాతావరణంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చలి తీవ్రత తగ్గుతూ, ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తూర్పుగో దావరి జిల్లాలో ఆది, సోమవారం పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపా రు. అలాగే.. పశ్చిమగోదావరి, ఏలూ రు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, అన్నమయ్య, చి త్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగుల తో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.




## వైసీపీపై మంత్రి ఫైర్..

**కృష్ణా, ఫిబ్రవరి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** **ఏపీ శాసనమండలిలో** వైసీపీ నేతల తీరుపై మంత్రి కొల్లురవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల ప్రవర్తన చాలా దుర్మార్గంగా ఉందన్నారు. ప్రజా సమస్యల మీద మాట్లాడాల్సిన దేవాలయం లాంటి అసెంబ్లీని.. వైసీపీ సభ్యులు అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. 'జగన్ అసెంబ్లీకి రారు.. శాసనమండలిలో సభ జరగనివ్వరు' అంటూ మంత్రి విరుచుకుపడ్డారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు మద్యం పేరుతో దోచుకోవడమే కాకుండా భూములను కూడా దోచుకున్నారని కొల్లురవీంద్ర ఆరోపించారు. ఆఖరికి ప్రపంచమంతా పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను కూడా కల్తీ చేశారన్నారు. తిరుమల లడ్డూలో నెయ్యి వాడకుండా నెయ్యిని సృష్టించారంటూ దుయ్యబట్టారు. కలియుగ దైవంగా భావించే వేంకటేశ్వర స్వామి పటాన్ని.. కాళ్లకు చెప్పులు వేసుకుని పట్టుకుని మరీ శాసనమండలిలో తిరిగారన్నారు. సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూడడానికి వెళ్తే.. దాన్ని కూడా రాజకీయం చేశారంటూ మంత్రి మండిపడ్డారు. మంత్రి లోకేశ్

2లో

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

### ఇద్దరు సైనికులు సహా 16 మంది మృతి




**ఇంటర్నెట్ డెస్క్:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో శనివారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు పాక్ సైనికులు, ఐదుగురు ఉగ్రవాదులు సహా మొత్తం 16 మంది మరణించారు. మృతులలో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారితో పాటు పౌరులూ ఉన్నట్టు సమాచారం. అనేక మంది సైనికులు గాయపడ్డారు. ఆ దేశంలో 15 రోజుల వ్యవధిలో ఇది మూడో ఆత్మాహుతి దాడి కాగా.. ఐదు రోజుల్లో రెండోది కావడం గమనార్హం.ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బన్ను జిల్లా సరార్ దర్గా ప్రాంతంలో ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో కూడిన ఓ వాహనాన్ని పాక్ భద్రతా దళాలు అడ్డుకున్నాయి. దీంతో ఆత్మాహుతి దళ సభ్యుడు సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. అయితే.. సైన్యానికి చెందిన వాహనం దాడు లను తట్టుకునేలా ప్రత్యేకంగా రూపొందించినది కావడంతో పేలిపోలేదు. దీనివల్ల వాహనానికి తీవ్ర నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. పేలుడు ధాటికి ఓ నిఘా సంబంధిత ఆపరేషన్లో పాల్గొంటున్న కమాం డింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ షాజాదా గుల్ మృతిచెందినట్టు సమాచారం. అయితే.. అఫ్గానిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఇటీవలి కాలంలో ఉగ్ర సంఘటనలు పెరిగాయి. కొద్ది రోజుల క్రితం.. తెహ్రిక్-ఎ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) బజౌర్ జిల్లాలోని ఓ చెక్‌పాయింట్‌ను పేలుడు పదార్థాలతో కూడిన వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో 11 మంది భద్రతా సిబ్బంది సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మలంగిలోని ఓ మదర్సా ఉన్న భవనం వద్ద కూడా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో భవనం పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు ధాటికి పరిసర ప్రాంతాల్లోని భవనాలు సహా అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## జగన్ నకిలీ సానుభూతి

### ప్రదర్శిస్తున్నారని లోకేశ్ ఎద్దేవా

**ఫిబ్రవరి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం తెలిసిందే. ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రవర్తించిన తీరు సిగ్గుచేటు. మన రాజకీయాలు ఎటు వెళ్తున్నాయి రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, ప్రపంచం ముందు దేశం పరువు తీయకూడదు అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దేశం విషయంలో అందరం ఐక్యంగా నిలబడాలని హితవు పలికారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. అసలు దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ విరుచుకుపడ్డారు.జగన్ హిపోక్రసీ అమోఘమని లోకేశ్ ఎద్దేవా చేశారు.భారతదేశ పెట్టుబడుల వాతావరణాన్ని అందరికంటే ఎక్కువగా దెబ్బతీసిన వ్యక్తి, ఇప్పుడు నకిలీ సానుభూతి ప్రదర్శిస్తున్నారు అని విమర్శించారు.



ఈ సందర్భంగా జగన్ గతంలో తీసుకున్న పలు నిర్ణయాలను లోకేశ్ ప్రస్తావించారు. 2017లో ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను అడ్డుకునేందుకు ఎయిర్‌పోర్టులో ధర్నా చేయడం, 2019లో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం, 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడులను వెనక్కి పంపడం, 2025లో ప్రభుత్వ నిధుల సమీకరణను అడ్డుకోవాలని ఆర్‌బీఐకి లేఖ రాయడం వంటి చర్యలను గుర్తుచేశారు. ఇప్పుడు ఏఐ సమ్మిట్ గురించి ఆందోళన చెందుతున్నట్లు నటించడం విడ్డూరంగా ఉందని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## ట్రంప్ టారిఫ్‌ల రద్దుపై భారత్ తొలి స్పందన ఇదే..




**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవని అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్రం తొలిసారి స్పందించింది. అమెరికా సుప్రీంకోర్టు తీర్పును, ఆ తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందనను విశ్లేషిస్తున్నట్టు వాణిజ్య శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.సుంకాలపై యూఎస్ సుప్రీంకోర్టు శుక్రవారంనాడు ఇచ్చిన తీర్పును

2లో

# వైసీపీపై మంత్రి ఫైర్..

ప్రభుత్వధనాన్ని ఎక్కడా వృథా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కాగా, సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆపై స్వామివారి నాగులపుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ట్రంప్ టారిఫ్‌ల రద్దుపై భారత్ తొలి స్పందన ఇదే..

పరిశీలిస్తున్నాం. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ కూడా మీడియా సమావేశంలో స్పందించారు. కొన్ని చర్యలను అమెరికా యంత్రాంగం ప్రకటించింది. ఈ పరిణామాలు, వాటి పర్యవసానాలు ఎలా ఉండవచ్చనే దానిపై విశ్లేషిస్తున్నాం అని వాణిజ్య శాఖ పేర్కొంది.

కాగా, సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ట్రంప్ ప్రపంచ దేశాలపై మళ్లీ 10 శాతం టారిఫ్‌లు విధించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై కూడా సంతకాలు చేశారు. ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హైస్ ప్రకటించింది. ఇండియాతో ట్రేడ్‌డీల్‌లో ఎలాంటి మార్పులు ఉండవని కూడా ట్రంప్ ప్రకటించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫస్ట్ ఫేజ్‌కు సంబంధించి చట్టపరమైన అంశాలను పూర్తి చేయడానికి భారత బృందం ఫిబ్రవరి 23న వాషింగ్టన్‌లో అమెరికా ప్రతినిధుల బృందంతో సమావేశం కానుంది.

## విశ్రాంతి గదుల మరమ్మత్తుల శంకుస్థాపన

మాచర్ల శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో.....



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో విశ్రాంతి గదుల మరమ్మత్తు పనులకు రూ.33 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెరసంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియుమాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,గవర్నమెంట్ హాస్పిటల్ మెంబర్,యూనిట్ ఇంఛార్జ్ మాచర్ల వాసు,డాక్టర్స్,హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ మరమ్మత్తు పనులు ఎంతో ఉపయోగపడనున్నాయని నాయకులు తెలిపారు.

## అంబటి రాంబాబు ని కలిసిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు పై అక్రమ కేసులు బనాయించిన చట్టబద్ధంగా ఎదుర్కొని బేలు పై ఇటీవల రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సందర్భంగా గుంటూరులోని వారి కార్యాలయంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు , పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ గారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సానికొమ్ము వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి రూరల్ మండలం పెద్దమక్కిన గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి సరస్వతి ల కుమార్తె రూప వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను కుటుంబ సమేతంగా ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి, లతానీలు , దొంతు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శేషారావుకు ఉత్తమ కవిగా ప్రశంసా పత్రం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామానికి చెందిన ప్రజాకవి దర్శి శేషారావు కు మరో మారు ఉత్తమ కవిగా ప్రశంసా పత్రము అందుకున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు శనివారం జరిగాయి . ఈ సందర్భంగా శేషారావు ను ఘనంగా సత్కరించారు. నేటి తరములో తెలుగు సాహిత్యంలో అద్భుతంగా రాణిస్తున్నందుకు ప్రపంచ తెలుగు కవుల సంఘం, ఏపీ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, ప్రపంచ తెలుగు కవుల వేదిక ఆధ్వర్యంలో తెలుగు ప్రాధాన్యత, భవిష్యత్తు అంశాలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేశ మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి కోటేశ్వరరావు, తెలుగు అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్, నాటక అకాడమీ చైర్మన్ గోపాలకృష్ణ, ప్రపంచ తెలుగు కవుల సంఘం కన్వీనర్ హరికృష్ణ పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో చంద్రబాబుతో జూనియర్ కోడెలా



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా** : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛంద కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ .ప్రజా సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబును సత్కరించిన జానీ



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** వినుకొండ పట్టణం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా సందర్భంగా చంద్రబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు . జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తున్నట్లు చంద్రబాబుకి జానీ తెలిపారు . ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో అన్నిచోట్ల తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని జానీకి సూచించారు.

# పన్నులతోనే ప్ర'గతి'

### వసూళ్లలో వెనుకబాటు
### ఉమ్మడి జిల్లాలో మొత్తం రూ.139.36 కోట్లు లక్ష్యం
### ఇప్పటివరకు వసూలైనది రూ.55.15 కోట్లు
### పెండింగ్ బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఒంగోలు, కార్పొరేషన్, ఫిబ్రవరి 21 పురపాలక సంఘాల్లో కార్యకలాపాలకు ప్రస్తుతం పన్నులే ఆధారం. వాటి వసూలు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఈ నేపథ్యంలో జనరల్ ఫండ్ లేక ఖజానాలు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలోని ఒంగోలు కార్పొరేషన్, మార్కాపురం, దర్శి, గిద్దలూరు, కనిగిరి, చీమకుర్తి, పొదిలి మునిసిపాలిటీల పరిధిలో 1,69,793 అస్సెస్‌మెంట్‌లు ఉండగా ఆస్తి పన్ను పాత బకాయిలు రూ.56.63 కోట్లు వసూలు కావాల్సి ఉంది. దీంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మరో రూ.83.33 కోట్లు వసూలు చేయాలి. ఇలా మొత్తం కలిపి రూ.139.36 కోట్లు వసూలు లక్ష్యంగా ఉంది. మరోవైపు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.150కోట్ల వరకు బిల్లులు పెండింగ్ ఉన్నాయి. వాటి కోసం కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారు. ఈనేపథ్యంలో అటు ఆస్తి పన్నుల వసూళ్లతో పాటు బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులపై అధికారులు ఆశ పెట్టుకున్నారు. అవి నూరుశాతం వసూలు అయితేనే పట్టణాల అభివృద్ధి, అప్పుల భారం కొంతమేర తీరే అవకాశాలు ఉన్నాయి.

ఆర్థికంగా బలపడాలంటే పన్నులే ఆధారం

వాస్తవానికి ప్రజలు పన్నుల రూపంలోచెల్లించిన నిధుల (జనరల్ ఫండ్)తో రోడ్లు, డ్రెయిన్‌లు, భవనాలు, ప్రహరీగోడల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగు, తాగునీటి సరఫరా నిర్వహణ చేస్తారు. వీటితోపాటు కొత్తగా పైపులైనులు, పాత వాటికి మరమ్మతులు, మరుగుదొడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, గోతులమయమైన రోడ్లకు ప్యాచ్ వర్కులు చేయాల్సి ఉంది. అయితే నిధుల కొరత కారణంగా అభివృద్ధి పనులఉ వదిలేసి, అత్యవసర పనులు పారిశుధ్యం, తాగునీటి సరఫరాకే అధికారులు పరిమితమయ్యారు. మరోవైపు 15వ ఆర్థిక సంఘం నిధులు ఉన్నప్పటికీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగాం(నాక్) కింద చేపట్టిన పనులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంచితే రెవెన్యూ సెక్షన్‌లో నెలకొన్న అలసత్వంతో ఆస్తి, తాగునీటి పన్నుల రూపంలో సుమారు రూ.139 కోట్లకుపైగా వసూలు చేయాల్సి ఉంది.

ఆదాయం కన్నా.. అప్పులే అధికం

ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న కార్పొరేషన్‌కు అప్పులే అధికంగా కనిపిస్తున్నాయి. ఒంగోలులో పైపులైను లేని శివారు కాలనీలకు నీటి ట్యాంకర్ల బిల్లుల బకాయిలు రూ.3.6కోట్లు ఉన్నట్లుగా తెలుస్తోంది. అవి చెల్లించకపోవడంతో ట్యాంకర్ల నిర్వహణ భారంగా మారిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. మరోవైపు గత ఐదేళ్లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ.50 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి వాటిని చెల్లించకపోవడంతో కొత్తగా పనులు చేపట్టేందుకు వారు ఆసక్తిచూపడం లేదు. మరోపు ప్రతిపాదించిన పనులకు టెండర్లు దక్కించుకుని ఇంకా ప్రారంభించనివి సైతం సుమారు రూ.50కోట్లకుపైన, విద్యుత్ బిల్లులు బకాయిలు రూ.10 కోట్ల వరకూ ఉన్నాయి. వీటితోపాటు నెలనెలా ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్‌వర్క్స్, పార్కుల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు చెల్లించాల్సి ఉంది. ఇలా కార్పొరేషన్ నుంచి చెల్లించాల్సిన బాకీలు కనిపిస్తుండగా, రావాల్సిన ఆదాయం మాత్రం అందులో సగం కూడా కనిపించడం లేదు. పన్నులు, కార్పొరేషన్ కాంప్లెక్స్‌ల అద్దెలు, ఇతరత్రా కలిపి రూ.20 కోట్ల వరకు రాబట్టాల్సి ఉంది. మరోవైపు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి కొన్ని నెలలుగా సెస్ రావాల్సి ఉంది. ప్రస్తుతం బీపీఎస్ స్కీం ద్వారా రూ.10కోట్లు వసూలైంది. అవి సీఎఫ్ఎంఎస్ ఖాతాలో ఉండటంతో వాటి కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు తమ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. దీంతో కార్పొరేషన్‌తోపాటు ఇతర మునిసిపాలిటీలలో అధికారులు రావాల్సిన ఆదాయం, చెల్లించాల్సిన బకాయిలపై తర్జనభర్జన పడుతున్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమురు నియోజకవర్గం :** నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కొల్లూరు మండలం వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం ?7,87,294 రూపాయలు అందింది.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చుల బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం సహాయ నిధి కార్యాలయానికి పంపించగా, పరిశీలన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో సహాయం మంజూరు చేయబడింది.

గ్రామాల వారీగా లబ్ధిదారులు

కొల్లూరు గ్రామం1. కోన శ్రీనివాసరావు కి 1,10,118 2 .కొలుసు వెంకటేశ్వరరావు కి 40,795

3. బాలిజేపల్లి గోపాల కృష్ణ మూర్తి కి 22,000/-
4. కొలుసు కృష్ణ కి 35,721
5. గోరిపర్తి జయ కృష్ణ కి 15,000

కిష్కిందపాలెం గ్రామం

6. కంచర్ల యఱ్ర కోటయ్య గకి -- ?37,108/-
7. బేతాల విమలమ్మ కి 41,025

ఇపూరు గ్రామం

8. వేమ్పాటి సూర్య మహాలక్ష్మి కి 31,958
9. ఈపూరు సుధాకర్ కి 41,425

ఇపురులంక గ్రామం

10. యలవర్తి శ్రీరాములు కి 32,786

పోతర్లంక గ్రామం

11. అమిరినేని శివ శంకరరావు కి -- 1,59,181
12. సుంకర సుబ్బారావు కి 33,795

క్రాప గ్రామం

13. క్రాప కోటేశ్వరరావు కి 13,800
14. తలశిల వెంకటరామయ్య కి 45,900

అనంతవరం గ్రామం

15. కట్ట కుటుంబ లక్ష్మి కి 33,795
16. శ్రీ లక్ష్మి కొడాలి కి 42,746

పెసర్లంక గ్రామం

17. వెంకట సుబ్రహ్మణ్యం తోట 50,141

ఈ సందర్భంగా మొత్తం 17 మందికి 7,87,294మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గారు స్వయంగా అందజేశారు.

ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్ బాబు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమురు నియోజకవర్గం :** స్వచ్ఛఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేమూరు నియోజకవర్గంలోని వేమూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు చేస్తున్న బార్ కోడ్ ద్వారా బయో మెడికల్ వ్యర్థాల సేకరణ విధానంను పరిశీలించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, పరిశుభ్రత ప్రమాణాలు మరియు అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

అలాగే శానిటేషన్ సిబ్బందితో సమావేశమై, వ్యర్థాల సేకరణ మరియు నిర్వహణ విధానంపై సమగ్రంగా పరిశీలించారు.అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద నుండి ఎన్టీఆర్ పురవేదిక వరకు ర్యాలీ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు.వేమూరు గ్రామంలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర” ప్రభుత్వ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబటి రాంబాబు కలిసిన పల్నాడు జిల్లా వైసీపీ నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** అంబటి రాంబాబుని కలిసిన పల్నాడు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

అంబటి రాంబాబు విడుదల తో కార్యకర్తలు,నాయకుల్లో కొత్త ఉత్సాహం ఉందని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అన్నారు అక్రమ కేసులో అరెస్టు అయి, రాజమండ్రి సెంట్రల్ జైల్ నుండి విడుదల అయిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ని పల్నాడు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పల్నాడు జిల్లా 50 కార్లు తో గుంటూరు వెళ్లి అంబటి రాంబాబు ని వారి నివాసం లో కలిశారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు , వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు , సత్తెనపల్లి నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతల ఇళ్లపై దాడి చేస్తేనో, అక్రమ కేసులు పెట్టి నాయకులు లను అరెస్టు చేస్తే వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు బయపడరని తెలిపారు. నాయకుల ఇళ్ల పై దాడులు అనే కొత్త సంస్కృతిని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిందని, 2029 లో మరల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని ప్రతీ ఒక్కరికి చర్యకు ప్రతీ చర్య ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజలకు మంచి చెయాలను తెలిపారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి జిలాని



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం వినుకొండ వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలాని ఘన స్వాగతం పలికారు.

# జీవి దంపతులను అభినందించిన సీఎం చంద్రబాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి** ‘ స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా శనివారం వినుకొండలో జరిగిన ప్రజావేదిక సభలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు- లీలావతి దంపతులు సీఎం చంద్రబాబు నాయుడు గారిని కలిసి దృశ్యాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఆయన ఆశీస్సులు పొందారు. వినుకొండ నియోజకవర్గంలో ౄ4 క్రింద 100 పేద కుటుంబాలను శివశక్తి ఫౌండేషన్ నుండి దత్తత తీసుకోవడం అభినందనీయమని, ఆ కుటుంబాలకు మీరు మెరుగైన సేవలు అందించాలని జీవి దంపతులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** మార్కాపురం, ఫిబ్రవరి 21 ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారైంది. ఈనెల 25న ఆయన వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. దోర్నాల మండలం కొత్తూరు వద్ద టన్నెళ్లను పరిశీలించను న్నారు. రూ.456 కోట్లతో జరుగుతున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు అధికారులకు సమాచారం అందింది. దీంతో ఏర్పాట్లలో వేగం పెంచారు. శనివారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, టీడీపీ ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద సీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నుంచి ఫీడర్ కాలువ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను జేసీ ఆదేశించారు. హెలిప్యాడ్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. మరోవైపు సీఎం కార్యక్రమ పర్యవేక్షణకు బందోబస్తు, సభా స్థలం వద్ద ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, తాగునీటి వసతి, విద్యుత్ పనులు, బారికేడ్లు ఇలా అన్నింటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులకు కలెక్టర్ రాజాబాబు బాధ్యతలు అప్పగించారు. ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సీఎం కార్యక్రమంలో ప్రజావేదిక పేరుతో పబ్లిక్ మీటింగ్, తరువాత పార్టీ శ్రేణులతో సమావేశం ఉంటుందన్న సమాచారంతో ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. సమగ్ర సమాచారంతో నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు అనంతరం సీఎం చంద్రబాబు తొలిసారి వస్తున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీడీపీ నాయకులు ఉత్సాహంగా సిద్ధమవుతున్నారు.

